128) పాడి

ప॥ భోగసహాయములె పొరుగెల్లా । ఆగమవిధులును ననంతములు ॥

చ॥ కులమున జుట్టాలు కోటానుగోట్లు । కలిమిలేమి కొక్కడనే గుఱి ।

***



***

పలులంపటములప్రజలే యిందరు । నిలిచినచోటికి నే నొక్కడనే ॥

చ॥ చెట్టడిచిన నిదె చేటడుపండ్లు । గుట్టు దెలుసుకొన గురి నేను ।

వొటుక సంసార మూరల్లా నిదె । పుట్టినప్పటికి భువి నొక్కడనే ॥

చ॥ చనవుమనవులకు జగమెల్లా నిదె । కొనకు మొదలికిని గురి నేను ।

యెనయుచు శ్రీవేంకటేశు డేలెగన । నినుపుగమి కాడ నే నొక్కడనే ॥